# దీపం చెప్పిన కతలు

గోపిని కరుణాకర్

## పచ్చనికాలం

ఈదరగాలి తిప్పిచ్చి మల్లిచ్చి కొట్టింది. వాన గుడిలోకి తొంగి చూసింది. జల్లు కొట్టేసరికి దీపాలు ఉలిక్కిపడినాయి. రెపరెపలాడతా కొంచెం ముందుకు జరిగి కుర్చున్నాయి.

దిగవింటి దీపం పచ్చనికాలం కత నెత్తుకునింది.

* * *

చలిమంట మెల్లమెల్లగా రగులుకొనింది.

గుడిసెలమింద, చింతచెట్లమింద, చింత పూతమింద, రాళ్ళమింద, గడ్డిమింద, గడ్డిపువ్వులమింద సుంకు రాలినట్టు మంచు కురస్తా వుండాది.

చెట్లు కదలడం లేదు. ఆకులు కదలడం లేదు. ఆకుల్లో దాగిన పువ్వులు కదలడం లేదు.


కొమ్మలమింద వొదిగిన కాకులు కదలడం లేదు. మంట సుట్టకారం కుర్చున్న ముసలి వాళ్ళలోన కదలిక లేదు. చెందమామ వెన్నెల అంతా గడ్డకట్టకపోయింది.

మంటొక్కటే కదలతా వుండాది. చిటపటమని నాలికలు కోస్తా వుండాది.

"ఎందుకట్టా దిగులుగా కుర్చోనుండారు? మీ కడుపు మంటను గదా నేను. నాతో చెప్పగూడదా! మిమ్మల్ని చూస్తావుంటే నాకు దిగులుగా వుండాది" చిన్నవ్వకల్లా వంగి అనింది చలిమంట.

"నోరు మూసుకోని వుండు సాలుగాని! మా కండ్లల్లో మండతా వుండావు. మా కడుపులో మండతా వుండావు. కండ్లముందర మండతా వుండావు. మమ్మల్ని కాల్చుకతింటా వుండేది సాలదా! ఏ జన్మలో ఏం పాపం చేసినామో, ఆ దేవుడు తొటి మరాలే కాలంలో ఒంటరిగా బతకమని శపించినాడు. దేవుడా! మా గుప్పెడు పాణాలను తోడేసి తీసకపో. నీకు పున్నెముంటుంది".

"రెక్కల కింద దాచుకుని పిల్లోల్లను సాక్కున్నేను. కరువు పిల్లోల్లను గెద్ద తన్నకపోయినట్టు తన్నకపోయింది" అని మంటని తిట్టుకుంటా కండ్ల నీళ్ళుపెట్టుకుని





# ఇంట గెలవని ఐశ్వర్య

ఐశ్వర్యారాయ్ కేన్స్ ఉత్సవంలో ఒక్క వెలుగు వెలిగి రచ్చగెలిచినా, ఇంట మాత్రం తలనొప్పులు తగ్గలేదు. సల్మాన్ ఖాన్‌తో నానా గొడవలు జరిగి సద్దుమణిగిన తరువాత, వివేక్‌తో లవ్‌స్టోరీ మొదలైంది. నిర్మాతలకు ఈ గొడవలు భయం కలిగిస్తున్నాయి. హాలీవుడ్‌లో నటించడం మాట అటుంచితే, బాలీవుడ్‌లో మాత్రం అవకాశాలు తగ్గిపోతున్నాయి. కొంతకాలానికి స్వయంకృతాపరాధంతో ఐశ్వర్య తెరమరుగైపోతుందేమో!

కొంచెం వెనక్కి జరిగి పుల్లల్ని ఎగదోసింది.

చిటపటమని మిణగరలు ఎగిరినాయి.

''గొర్రెల తాతా... చిన్నవ్వ కోపంగా వుండాది. నువ్వన్నా చెప్పు... ఎందుకు మీకు ఈ దిగులు? ఎందుకిట్టా పుల్లపుల్లగా ఎగదోసి నన్ను మండిస్తారు?'' గొర్రెల తాతని కదిలించి చూసింది చలి మంట.

గొర్రెలతాత ఉలకలేదు. పలకలేదు.

నాలుగు మిణగరలు ఎగిరి పంచెమింద పడినాయి. ఉలిక్కిపడి పంచె ఇదిలించినాడు.

''ఏమీ మంటకు పొయ్యేకాలం? మిణగరలు కక్కతా వుండాది. మేడిపట్టిన చేతుల్ని కరువు మేసేసింది. ముష్టిమడకని చెదులు మేస్తా వుండాది. పాలకొండల్ని అగ్గిమేసేసింది. కన్నపేగుని నువ్వు కాలస్తా వుండావు. సాలదా? పంచెకంటుకుని నన్ను గూడా కాల్చక తింటావా, ఏంది?'' అని.

పుల్లల్ని ఎగదోసి మంటని కొంచెం వెనక్కి తోసినాడు.

''నువ్వన్నా చెప్పు కుమ్మరివేమ సిద్దు? నేనేమన్నా తప్పుగా మాట్లాడితినా. ఎందుకింత మీకు దిగులు? ఎందుకిట్టా నన్ను మండిస్తారు?''

బీడీ కాల్చుకునే దానికి ముందుకు సాపిన కుమ్మరివేమసిద్దు చేతిని తాకింది మంట.

''ఎందుకిట్టా మిందికొస్తావు. దూరంగా వుండు. కుమ్మరి సారె ఊపిరొదిలింది. కుండ బతుకు పగిలి పెంకులైంది. సారెమింద ముల్లోకాలను తిప్పిన చేతులకి లక్కవాయి (పక్షవాతం) కొట్టింది'' అని మంట తగిలిన చేతిని వెనక్కుతీసి, మండే పుల్లతో బీడీ ముట్టించుకుని పుల్లల్ని ఎగదోసినాడు కుమ్మరి వేమసిద్దు.

మల్లా మంట చిటపటమని రగులుకొనింది.

''అందరూ ఎందుకిట్టా నన్ను కసురుకుంటారు. నువ్వన్నా చెప్పు తొగటోళ్ళ చెంగన్నా? నేను అడిగిన దాంట్లో తప్పేమన్నా వుండాదాని. నన్ను మండించేది మీరే. నామింద మండిపడేదీ మీరే! ఇదేమన్నా నాయంగా వుండాదా మీకు?'' గాలివాటంగా పొయ్యి తొగటోళ్ళ చెంగన్నని తాకింది మంట.

''అగ్గిపెట్టెలో పట్టే చీరనేసినోడ్ని. మగ్గం పేగులు కుతకుతా వుడకతా వుండాయి. బుటాలు బుటాలుగా, లతలు లతలుగా, నెమలి అంచు చీరగా, అందంగా బతుకుని అల్లుకోవాల్సిన దారపోగు వురిపోగైంది. కలలో గూడా వూహించలేదు. నాకు తలకొరివి పెట్టాల్సినోడికి నేను తలకొరివి పెట్టాల్సి వస్తుందని! చీరనేసిన చేతుల్ని చిమ్మట కొట్టేసింది'' అని నాలుగు పుల్లల్ని మంటలో వేసినాడు.

''పుల్లలేసి నన్నెందుకు మండిస్తారు? చెంబుడు నీళ్ళు పోసి నన్ను ఆర్పేయండి. మీకు పున్నెముంటుంది'' చలిమంట నాలికలు సాస్తా అరస్తా వుండాది.

దాని అరుపుల్ని ఎవరూ పట్టించుకోలేదు. పుల్లల్ని ఎగదోస్తానే వుండారు.

చిటపటమని మిణగరలు ఎగరతా వుండాయి.

చింతాకులు గలగలా కదిలినాయి. చింతపూత పలపలా రాలింది.

గొర్రెలతాత పక్కన పడుకోనుండే కుక్క 'కుయ్ కుయ్‌మని' మూలిగింది. దాన్ని వొళ్ళోకి తీసుకుని పసిబిడ్డ మాదిరి అదుముకొన్నేడు.

తల ముందుకుసాపి కండ్లు మూసుకునింది కుక్క.

''తుంట బీడీ వుంటే ఇస్తావా వేమసిద్దు'' నోరు తెరిసి అడిగినాడు గొర్రెలతాత.

''లేదన్నా! నాలుగు దినాలైంది బీడీ తాగి. నాలిక తిమ్మిరెక్కింది. పిచ్చిపట్టినట్టుండాది'' అన్నేడు కుమ్మరి వేమసిద్దు.

''ఏం కాలమొచ్చె మామ పాడుకాలం. బీడీ మింద బీడీ తాగతా వుంటివి. నోరు తెరిసి అడిగినోడికి లేదనకుండా ఇస్తా వుంటివి'' అన్నేడు తొగటోళ్ళ చెంగన్న.

''ఏం చేద్దాం. ఎల్లకాలమూ ఒకటిగా వుండదు. అప్పుడంటే దొడ్డినిండా గొర్రెలుండె, కొమ్ములు తిరిగిన పొట్టేండ్లు వుండె, ఆదివారం జీవాల సంతకు పీలేరుకు తోలకపొయ్యి అమ్మితా వుంటి. చేతినిండా దుడ్డు మెదలతా వుండె. సంత సంతకు అయిదు బండల్ల మేకమార్కు బీడీలు కొంటా వుంటి. అందరికీ పిలిసి పిలిసి ఇస్తా వుంటి. నేను తనివితీరా తాగతా వుంటి. ఇప్పుడు గొర్రెలూ లేవు. దుడ్డూ లేదు'' అన్నేడు గొర్రెల తాత.

''అన్నం లేకపోయినా పరవాలేదు గాని బీడి తాగకపోతే పాణం పోతిందిబ్బా!'' అన్నేడు కుమ్మరి వేమసిద్దు.

''బీడీ అంటే గుర్తుకొచ్చింది. నిన్న మద్దేన్నం బురదన గుట్టకాడ కట్టెలు కొట్టి, మోపును మర్రి చెట్టుకు ఆనించి నీడన కుర్చున్నాను. ఎవురో నాలాంటి ముసలాయనే వచ్చి నీడన నిలబడినాడు''

నేను ఆయనకల్లా కండ్లు పొడుసుకోని చూస్తి. నా పక్కనే కుర్చున్నాడు.

''ఏ ఊరన్నా మనది?'' అని అడిగితి.

''మాది చానాదూరమన్నా. ఈడికి ముప్పై ఆమడ వుంటింది. రాజంపేట మాది. బీడీ తుంట వుంటే ఇస్తావాన్నా? పాణం పెరకతా వుండాది''

అని అడిగినాడు.

నోరు తెరిసి అడిగినవాడికి లేదు అనింది లేదు. నాకోసం ఎంతో అబ్బురంగా దాచుకున్న బీడీ ఇచ్చేస్తి.

అగ్గిపుల్ల వెలిగిస్తే, వంగి బీడీ ముట్టించుకున్నేడు.

''ఇక్కడ ఏంపనుండి వచ్చినావన్నా!'' అని అడిగితి.

''వడ్డెబోయలమన్నా మేము. మా వడ్డోళ్ళంతా కడుపు చేతపట్టుకుని అయిదరాబాదుకు పొయినారు. ఇప్పుడు ఎవురు చెరువులూ, బావులూ తవ్విస్తా వుండారు? మాకు పనులుంటే గదా! నాకు నలుగురు కొడుకులు, ఇద్దరు కూతుళ్ళు. కొడుకులూ, కూతుళ్ళూ, కోడళ్ళూ, అల్లుల్లూ అందరూ యలబారి పిల్లాజెల్లతో సహా అయిదరాబాదుకు పొయినారు''

''నేనొక్కడ్నే మిగిలినా!''

''నేను ఆ టవున్లో బతకలేనన్నా. వూపిరాడక వుక్కిరిబిక్కిరై చస్తా. ఈ పల్లె కొంపల్లో, ఈ చెట్లంటీ, గుట్లంటీ బతికినోన్ని ఆ టవున్లో బతకలేను. అందుకే నేను పోలా. మీ ఊర్లో రాజారెడ్డి బాయిపూడెత్తించి, ఉల్లిపోయిన దొరువు కట్టించాలని పిలిపించినాడు. ఇక్కడ్నే నెలనాళ్ళు వుంటాను'' అని చెప్పినాడు వడ్డెబోయడు.

''మా పల్లె ఆ గుట్టకిందనే. మారసానివారిపల్లెంటే ఎవురైనా చెపుతారు. మేము అందరం ముసలోళ్ళమే వుండాము. ఏడేండ్లు కరువు పెట్టింది. మావోళ్ళు గూడా పీలేరుకి వలస పొయినారు. ఒగదినం రాన్నా మా పల్లెకు'' అని పిలిస్తి.

''వీలు చూసుకోని వస్తాను. వస్తాన్నా?'' అని యలబారిపొయినాడు.

''వున్న ఒక్క బీడీ ఆయనకిచ్చేసి నేను ఇప్పుడు వక్కదవన్నేసుకుని వుండాను గాని బీడీ ముట్టించి రెండు గుక్కలు పొగ తాగినాక ఆ వడ్డె బోయడి మొగంలో చూడాలి ఆనందం. కోటి రూపాయలు ఇచ్చినా ఆ ఆనందానికి సరితూగదు'' అని చెప్పినాడు గొర్రెలతాత.

మంచు కురస్తానే వుండాది. తల కోన మూలన ఆకాశం ఎర్రబడింది.

చింతచెట్ల మింద కాకులు 'కావుకావని' గొంతు చించుకుంటా వుండాయి.

కుక్క మొరిగింది.

అందరూ తలలు తిప్పి చూసినారు.

మంచులో ఎవరో నడిసి వస్తా వుండారు. సరిగా కనపడడం లేదు. మెల్లిమెల్లిగా దగ్గరయినాడు. మంచును పూర్తిగా తొలిగించినాడు.

వడ్డె బోయడు!

''రాన్నా.. రా! నీకు నిండు నూరేళ్ళు. నీ గురించే చెప్పతా వుండాను. నువ్వు వస్తా వుండావు'' అన్నేడు గొర్రెలతాత.

మంట దగ్గరకొచ్చి కుర్చున్నాడు వడ్డె బోయడు.

''నిన్న మద్దేన్నం కలిసినాడని చెపితినే ఆయనే ఈయన్న. నీ గురించే మాట్లాడుకుంటా వుండాము. ఏమన్నా ఏమయింది నువ్వు పొయిన పని?'' అని అడిగినాడు గొర్రెల తాత.

''అబ్బేమో పూడెత్తిచ్చి ఉల్లిపొయిన దొరువును కట్టించాలంటాడు. కొడుకేమో బాయీ నేల తెగనమ్మేసి టవునుకు పొయ్యి యాపారం చేసుకుంటానంటాడు. అబ్బా కొడుకుల పందెంలో కొడుకే గెలిచినాడు. నేను వట్టి చేతుల్తో తిరిగొస్తి'' అని చెప్పినాడు వడ్డె బోయడు.

''అరేరే.. ఇంతదూరమొచ్చి బత్తెంగూడా వుత్తదయిపాయనే'' అన్నేడు గొర్రెలతాత.

''దావబత్తెం కోసమో, నాలుగు రూకలు వస్తాయన్నో నేను ఇంతదూరం రాలేదన్నా! ఎన్నాళ్ళయింది బండలు కొట్టి? చేతులు పెరకతా వుండాయి. సలుపు తీర్చుకుందామని వస్తి'' అని చేతుల్ని సాపినాడు వడ్డె బోయడు.

చేతులు వణకతా వుండాయి.

''మాకు అట్నే వుందన్నా! మేడిపట్టీ, పారపట్టీ, పలుగు పట్టీ, మగ్గం పట్టీ, సారెపట్టీ చాన్నాళ్ళయింది. మా చేతులూ సలపతానే వుండాయి'' అని గొర్రెల తాత చేతుల్ని ముందుకు సాపినాడు.

మిగతా వాళ్ళు గూడా చేతుల్ని ముందుకు సాపినారు. అందరి చేతులూ వణకతా వుండాయి.

''నువ్వేమి దిగులుపడాల్సిన పని లేదన్నా. నువ్వు మాతోనే కలిసుందువు. నా మొనుసులోని మాట చెప్తాను. నీకు ఇష్టమైతే మాతో వుండు. లేదా నీ దావ నువ్వు చూసుకో'' అన్నేడు గొర్రెల తాత.

చెప్పమన్నట్టు తలూపినాడు వడ్డె బోయడు.

''రాత్రంతా నిద్దర లేదు నాకు. ఆలోచిస్తానే వుండిపోతి. నువ్వు నిన్న మద్దేన్నం కలిసినప్పట్నుంచి మొనుసులో మెదలతా వుండాది. మా వంకబాయి ఉల్లిపొయ్యి పూడిపొయింది. మేము పూడెత్తి బాయి తవ్వతాము. నువ్వు ఒగపక్క నుంచి దొరువు కట్టు. మనమందరం కలిసి బాయిని తవ్వుకుందాం. ఏమంటావు?'' అని అడిగినాడు గొర్రెల తాత.

''ఊరు పొమ్మంటా వుండాది. కాడు రమ్మంటా వుండాది. ఈవగిసిలో బాయిని తవ్వడం మనవల్ల అయ్యే పనేనా అని'' తొగటోళ్ళ చెంగన్న అనుమానంగా అడిగినాడు.

''ఏందన్నా అట్లా మాట్లాడతావు? మనిషికి మించింది ఏముండాది. కొండను పిండి చెయ్యలేమా! మంట ముందు కుర్చోని సలికాచుకుంటా వుంటే, కడుపు మంట ఎక్కువైతిందేగాని సల్లారదు. మనమందరం కలిసి బాయిని తవ్వుదాం'' అన్నేడు వడ్డె బోయడు.

అందరూ ఒప్పుకొన్నెట్టు తలలూపినారు.

చేయి చేయి కలిపినారు.

ఆపొద్దుట్నుంచి పారా పలుగూ చేతపట్టి బాయిని తవ్వుతున్నారు.

రాయీ రప్పనూ పెళ్ళగిస్తా వుండారు. బురద మన్నుని బక్కెనతో చేదేస్తా వుండారు. నేలను చెమటతో తడిపి బాయిని తవ్వతా వుండారు.

రాయీరాయీ పేరుస్తా ఇంగొకపక్క నుంచి వడ్డె బోయడు దొరువుని కడతా వుండాడు.

ఒగరోజు,

మద్దేన్నం ఎండ మిడిసిపడతా వున్నింది.

అందరూ సంగటి తిని కానగ చెట్ల నీడన తలలు వాల్చినారు. గొర్రెల తాత గూడా వొళ్ళు మరిసి నిద్రపొయినాడు.

ఆ నిద్దరలో కమ్మని కల కన్నేడు. కలలో.. బాయి నిండింది. అలలతో తొణికిసలేస్తా వుండాది.

గొర్రెల తాత కపిలి కట్టినాడు. బాన బాయిలో మునగతా లేస్తా పొయ్యి తొండంతో కాలవలో నీళ్ళు కుమ్మరిస్తా వుండాది.

కొంతమంది మడకలు కట్టినారు. కొంత మంది నాట్లు వేస్తున్నారు.

అంతలోనే పొట్టకొచ్చిన వరిమడిలో కలుపులు తీస్తున్నారు. చేత్తో జెండాల్ని ఊపినట్టు పొట్ట పగిలిన వరికర్రలు కంకుల్ని ఆడిస్తున్నాయి.

వరి కంకుల మింద గువ్వలొచ్చి వాలి ఊయలూగతా వుండాయి.

మల్లా పచ్చని కాలమొకటి పరిగెత్తుకుంటా వచ్చింది.

అని కత చెప్పింది దిగవింటి దీపం.

★



## తేజూ పశ్చాత్తాపం

**తే**జస్విని తెలుసుకదా? గతంలో కుర్రకారును కిర్రెక్కించిన పద్మినీ కొల్హాపురి చెల్లి. లబోమంటోంది ఇప్పుడు. 'జూలీ' సినిమాలో మొదట ఈ పిల్లకే ఆఫర్ వచ్చింది. కానీ వాళ్ళ బావ టుటుశర్మ సైంధవుడల్లే అడ్డుపడ్డాడు. అది వెలయాలి కథ కాబట్టి బోలెడంత శరీర ప్రదర్శన వుంటుందంటూ మరదలిని కాదనిపించాడు. నిర్మాతలు ఆ తరువాత నేహా ధూపియాను తీసుకున్నారు. సినిమా పెద్దగా పోలేదుకానీ నేహాకు అపరిమితంగా ప్రచారం లభించింది. ఒప్పుకునుంటే బాగుండేదేమో అన్నది ఇప్పుడు తేజూ చింత.